Follow: @ANNTELUGU
19-12-2024
ANN తెలుగు
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 18 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

ఇన్‌సైడ్..

## ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్



- త్వరలోనే అకౌంట్లలో డబ్బులు
- ప్రతీ ఏటా రూ.12వేలు
- మంత్రి కీలక ప్రకటన

03

## కేసీఆర్ అసెంబ్లీకి రావొద్దనే



- హరీష్ రావు డ్రంకెన్ డ్రైవ్ డిమాండ్
- జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

03

## అసెంబ్లీలో డ్రంక్ & డ్రైవ్ లొల్లి



- అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ పెట్టాలన్న హరీశ్
- తాగి సభకు వస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- మీ మామ సభకు తాగి రావడం లేదంటూ విప్ ఐలయ్య ఫైర్
- కోమటిరెడ్డి వర్సెస్ హరీశ్ మధ్య మాటల మంటలు

03



# రోజుకో వేషం

### ఒకరోజు నలుపు.. మరోరోజు ఖాకీ

బటన్‌లు వదిలేసిన టీషర్ట్ లు..
గులాబీ ఎమ్మెల్యేల ఫ్రస్టేషన్

వివరాలు 3లో

# చెప్పాడు.. చేశాడు



## బంగాళాఖాతంలోకి ధరణి..

### చెప్పినట్లే చేసిన సీఎం రేవంత్

ధరణిని సముద్రంలోకి విసిరేస్తామన్న ముఖ్యమంత్రి మాట నమ్మారు

అందుకే.. కాంగ్రెస్‌ను గెలిపించారు

ఇక భూ భారతి.. 2024 ఆర్వోఆర్ చట్టం ప్రకటించిన మంత్రి పొంగులేటి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలోకి విసిరేస్తామంటూ ప్రకటించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే.. దానిని నిజం చేసి చూపారు. తెలంగాణ రెవెన్యూశాఖలో ప్రకంపనలు తీసుకొచ్చిన ధరణి చట్టాన్ని రద్దుచేసి.. కొత్తగా భూ భారతి చట్టం తేవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లే చేశారు. బుధవారం శాసనసభలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టంతో భూములపై ప్రజలకు హక్కు ప్రక్రియ మరింత సులభం కానుండగా, గత నాలుగేళ్ళుగా ప్రజలు పడుతున్న కష్టాలు తొలిగిపోనున్నాయి. తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ భూభారతి చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం శాసనసభలో మంత్రి భూభారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఇటువంటి అద్భుత చట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు.

వివరాలు 4లో



## కేసీఆర్.. ప్రజల వైపా?..

# ఆదానీ, మోదీ వైపా?

### బీఆర్ఎస్ వైఖరి తేల్చాలి..

వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబానికి భయం

బీజేపీ పెద్దల కాళ్లు మొక్కి అరెస్టులను తప్పించుకుంటున్నారు

దేశం పరువుతీసిన అదానీ, మోదీ

వ్యాపారం చేయాలంటే లంచం ఇవ్వాలనే పరిస్థితిని తెచ్చారు:సీఎం రేవంత్ ఫైర్

చలో రాజ్‌భవన్‌లో రోడ్డుపై బైఠాయించి సీఎం నిరసన

**హైదరాబాద్, మహా:** అదానీ - ప్రధాని కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అదానీ ఆర్థిక అవకతవకలు, మణిపూర్ అల్లర్లపై తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం చలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్‌కు ర్యాలీగా వెళ్లారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**కేసీఆర్ స్టాండ్ ఏమిటో చెప్పాలి..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా డిమాండ్ కోసం నిరసన తెలపడం, చట్ట సభలను స్తంభింపజేయడం చేస్తాం. ఎన్ని నిరసనలు చేసినా మోదీ దిగిరావడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చింది. దేశం కోసం రోడ్డెక్కుతాం.. చట్ట సభల్లో నిరసన తెలియజేస్తాం. బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తారు అంటున్నారు. నేను చేయను.. మరి మీరు చేయండి.

మిగతా 2లో

# కేసీఆర్ చెప్పినట్లే చేశాం

### వాడీవేడిగా కాళేశ్వరం కమిషన్ విచారణ

- రజత్ కుమార్, జోషిలను విచారించిన కమిషన్
- నేడు సోమేష్ ను విచారించే అవకాశం
- అసెంబ్లీ ఉన్నందున తాను రాలేనన్న స్మితా సభర్వాల్



**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, మేడిగడ్డ కుంగుబాటుపై కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. బుధవారం నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్లతో ప్రస్తుత ఐఏఎస్ అధికారులను కమిషన్ విచారిస్తోంది. అందులో భాగంగా ఈరోజు పలువురు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు కమిషన్ ముందు హాజరయ్యారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఎస్‌కే జోషి, నీటిపారుదల శాఖ కార్యదర్శిగా పనిచేసిన రజత్ కుమార్‌ను కమిషన్ విచారించింది. ఈ కమిషన్ విచారణ వాడీవేడీగా జరిగింది.

మిగతా 2లో

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు

### కలలో కూడా అంబేద్కర్‌ను అవమానించని పార్టీ మాది

కావాలనే కాంగ్రెస్ దుష్ప్రచారం.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, మహా :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎదురుదాడికి దిగారు. అంతే కాకుండా కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువలను ఉల్లంఘించారని ఆరోపించారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని, ఆయనను ఎప్పటికీ, కనీసం కలలోనూ అవమానించలేని పార్టీ నుంచి తాను వచ్చినట్లు పేర్కొన్నారు.

మిగతా 2లో



## లగచర్ల ఘటనలో కీలక అప్‌డేట్

- అరెస్టయిన వారిలో 23 మందికి బెయిల్
- ఇంకా జైలులోనే సురేశ్

05

## శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్



- సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్
- రెండు వారాలుగా కిమ్స్‌లో చికిత్స
- శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అల్లు అరవింద్

02

## టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా దిల్‌రాజు

### బాధ్యతలు స్వీకరణ

సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి

సింగిల్ విండో ద్వారా షూటింగ్‌లకు అనుమతి

దిల్‌రాజు స్పష్టీకరణ

వివరాలు 2లో

## జమిలి ఎన్నికలపై 31 మందితో జేపీసీ

- లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలకు చోటు
- కమిటీ సభ్యురాలిగా ప్రియాంక
- ప్రతిపాదించిన కాంగ్రెస్

**ఢిల్లీ, మహా :** జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.



మిగతా 2లో

# అల్లు అర్జున్ అభిమానులకు ఊహించని షాకిచ్చిన పోలీసులు!

## బన్నీ అరెస్టు తర్వాత అభిమానుల అత్యుత్సాహం

**తెలంగాణ పోలీసులు, సీఎం రేవంత్ రెడ్డిపై నెట్టింట అభ్యంతరకర పోస్టులు**

**అలాంటి అభ్యంతరకర పోస్టులపై నిఘా పెట్టిన పోలీసులు**

**కాంగ్రెస్ నేతలు సహా పలువురి ఫిర్యాదు మేరకు తాజాగా బన్నీ ఫ్యాన్స్‌పై కేసులు నమోదు**




**హైదరాబాద్, మహా:** ఈ నెల 4న 'పుష్ప 2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషాద ఘటన నేపథ్యంలో హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, తమ అభిమాన హీరోను అరెస్టు చేయడం పట్ల బన్నీ ఫ్యాన్స్ తెలంగాణ పోలీసులు, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అలాంటి అభ్యంతరకర పోస్టులపై నిఘా పెట్టిన పోలీసులు.. కాంగ్రెస్ నేతలు సహా పలువురి ఫిర్యాదు మేరకు తాజాగా అల్లు అర్జున్ అభిమానులపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న పలువురు బన్నీ ఫ్యాన్స్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు చర్యలకు ఉపక్రమించడంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆగమేఘాల మీద తాము చేసిన సోషల్ మీడియా పోస్టులను తొలగించే పనిలో పడినట్లు తెలుస్తోంది.



## శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్

**హైదరాబాద్, మహా :** ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్‌ను సినీ నటుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ బుధవారం పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ రెండు వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగానే ఉంది కిమ్స్ వైద్యులు చైతన్, విష్ణుతేజ్ నిన్న రాత్రి వెల్లడించారు. ఐసీయూలో వెంటిలెటర్‌పై ఉన్నట్లు చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందడం లేదని, బాలుడిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తున్నామన్నారు.



## కేసీఆర్.. ప్రజల వైపా?..

# ఆదానీ, మోదీ వైపా?

(మొదటిపేజీ తరువాయి)

అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏమిటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్లు మొక్కి అరెస్టులను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు వైపా..? అదానీ - ప్రధాని వైపా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చెప్పాలి' అంటూ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం భయపడుతుందని ఎద్దేవా చేశారు.

### దేశ ప్రతిష్టను దెబ్బతీశారు..

'ప్రధాని, అదానీ అనుబంధం దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోంది. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇవ్వాలని అనే పరిస్థితిని తెచ్చారు. అదానీ - ప్రధాని కలిసి దేశం పరువు తీశారని రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది. అదానీ విషయంలో ప్రధానిని అడిగినా, కడిగినా కనీసం మాట్లాడటం లేదు.



## కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విందు

**హైదరాబాద్,మహా :** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ నేతలకు తాజ్ దక్కన్ హోటల్ లో విందు ఇవ్వనున్నారు. టీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు దాటిన సందర్భంగా డిన్నర్ పార్టీ ఇస్తున్నారు. ఈ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు హాజరుకానున్నారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , ఎంపీలు ముఖ్య నేతలు పాల్గొంటారు.

## హెయిర్ స్టైల్ మార్చేసిన ట్రంప్

**హీరోలా ఉన్నారంటున్న నెటిజన్లు**



**మహా:** ఇటీవలే జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి రెండోసారి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నాడు డొనాల్డ్ ట్రంప్. 2025 జనవరి నెలలో అమెరికా అధ్యక్ష పదవిలోకి వచ్చి దేశాన్ని ఏలబోతున్న ఈయన తాజాగా సరికొత్త హెయిర్ స్టైల్‌తో దర్శనం ఇచ్చారు. వైట్ టీ షర్టు, బ్లాక్ ప్యాంటులో కనిపించడంతో పాటు న్యూ హెయిర్ స్టైల్‌లో.. మరింత అందంగా కనిపించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ట్రంప్ హెయిర్ స్టైల్ మార్చారంటూ చెబుతున్న వైరల్ వీడియోలో.. ఆయన చాలా అందంగా కనిపిస్తున్నారు. తెలుపు రంగు టీషర్టుతో పాటు నల్లని ప్యాంటు వేసుకున్న ఆయన వైట్ కలర్ షూస్ ధరించారు. అయితే ఆయన ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్డ్ క్లబ్‌లో తన ప్రైవేటు ప్రాపర్టీ వద్దకు వచ్చారు. ఈక్రమంలోనే ఆయనను చూసిన అమెరికన్లు గట్టిగా కేకలు వేశారు. ట్రంప్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఇదంతా ఇలా ఉండగా.. ఈ వీడియోలో ఆయన హెయిర్ స్టైల్ మారిపోయినట్లు తెలుస్తుంది.

# మాతృభాషను చిన్నతనంగా చూడొద్దు

**ప్రాంతీయ భాషలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ, మహా :** ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, భిన్న భాషల వైవిధ్యత గల దేశం భారత్ అని ప్రపంచవ్యాప్తంగా ఇంత వైవిధ్యత ఉన్న దేశం మరొకటి లేదన్నారు. 121 భాషలు మన దేశంలో ఉన్నాయన్నారు. మన రాజ్యాంగంలో 14 అధికార భాషలుండేవని ఇవాళ ఆ సంఖ్య మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 21 భాషలకు పెరిగిందని వెల్లడించారు. ఈ భాషలు మన సంస్కృతి, వారసత్వాన్ని, మన జ్ఞాన సంపదకు నిలయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం, వాజ్ పేయి నేతృత్వంలో ఉన్నప్పటి నుంచి ప్రాంతీయ భాషలకు సరైన ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

### భాషే కీలకం...

భాష మన సంస్కృతికి ఆత్మ వంటిదని వాజ్‌పేయి చెప్పేవారని గుర్తు చేశారు. జ్ఞానాన్ని ప్రసరింపజేసేందుకు 1835లో మెకాలే ద్వారా భారత శాస్త్రీయ భాషల ప్రాధాన్యం తగ్గించే ప్రయత్నం జరిగిందని, ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. స్వాతంత్ర్యానంతరం 1956లో భాషా ఆధారిత రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినప్పుడు దేశానికి సహకార సమాఖ్య, పాలనా పరమైన అంశాల కోసం భాష కీలకమైన అంశంగా మారిందన్నారు. పాలనాపరమైన సౌలభ్యం కోసం మూడు భాషల ఫార్ములాను రూపొందించారని తెలిపారు. ఈ ఫార్ములా వినియోగంలో ప్రజలు సంతృప్తిగా లేని కారణంగా మార్పులు తీసుకురావాలనే డిమాండ్ పెరిగిందన్నారు. దీనికి అనుగుణంగా ప్రధాని మోదీ 2020లో ఎన్ఈపీ 2020 నూతన జాతీయ విద్యావిధానం ద్వారా కనీసం రెండు ప్రాంతీయ భాషలను విద్యార్థులు నేర్చుకునేలా ప్రోత్సాహాన్ని అందించారని వెల్లడించారు.

### ఆ చట్టం తెచ్చాం...

ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో అధికార భాషల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టామన్నారు. దీని ప్రకారం జమ్మూకశ్మీర్‌లో అధికారిక అవసరాల కోసం కశ్మీరీ, డోగ్రీ, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీని వినియోగించేలా చట్టం తీసుకొచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వంలో జరిగిన ఎన్ఈపీ2020 ద్వారా స్థానీయ భాషలకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. మొదట్లో దీన్ని విమర్శించిన వారు కూడా ఇప్పుడు సమర్థిస్తున్నారని చెప్పారు. విద్యావిధానం సులభతరం అవుతుందని, మాతృభాషలో విద్య ద్వారా వికాసం సాధ్యమవుతుందన్న వివిధ అధ్యయనాల ఆధారంగానే మోదీ సర్కారు ముందుకెళ్తోందని చెప్పుకొచ్చారు.

### 75 ఏళ్లూ పూర్తి..

హిందీ బలోపేతం కావాలని, అలాగే ప్రాంతీయ భాషలు కూడా బలోపేతం కావాలని అప్పుడే దేశం అన్ని రంగాల్లో మందుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని కేంద్రమంత్రి అన్నారు. హిందీ భాషపై కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే వివాదం చేసే ప్రయత్నం చేశాయని, కానీ ప్రజలు అన్ని భాషలను సమానంగా ఆదరించారని తెలిపారు. ఈ ఏడాది హిందీ భాషకు అధికార భాష హోదా పూర్తి అయ్యి 75 ఏళ్లు అయిందన్నారు. క్లాసికల్ లాంగ్వేజెస్ విభాగంలో పనిచేస్తున్న వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించేందుకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందిస్తున్నామన్నారు. సంస్కృత భాషలను ప్రోత్సహించేందుకు మూడు రాష్ట్రీయ సంస్కృత్ విశ్వవిద్యాలయాలను స్థాపించామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్‌లో అక్టోబర్ 3, 2024 నాడు.. 5 భాషలకు క్లాసికల్ లాంగ్వేజెస్ హోదా ఇచ్చామన్నారు. మరాఠీ, బెంగాలీ, అస్సామీ, పాలీ, ప్రాకృత్ భాషలకు ఈ హోదా ఇచ్చామని తెలిపారు. భారతదేశంలో క్లాసికల్ లాంగ్వేజ్ హోదా పొందిన భాషలు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, సంస్కృత్‌తో కలుపుకుని..11 భాషలకు ఈ హోదా అందిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

### మాతృభాషలో చదివించండి...

**మాతృభాషను అందరం మర్చిపోతున్నామని.. తల్లిదండ్రులు కూడా ఇంగ్లీష్‌లో చదివించాలని అనుకుంటున్నారన్నారు. మెడికల్, ఇంజనీరింగ్‌లో కూడా రానున్న రోజుల్లో మాతృభాషలో పరీక్ష రాసే విధానాన్ని తీసుకొస్తామన్నారు. 1100 వందల భాషలు కనుమరుగైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలందరినీ కోరేది ఒకటే మాతృభాషలో విద్యాబోధన చేయాలన్నారు. మాతృభాష కోసం పని చేసే వారిని అభినందిస్తున్నామని తెలిపారు. మీడియా, పత్రికలు లేకపోతే అనేక మంది మాతృభాష మర్చిపోయే వారన్నారు. తల్లిదండ్రులు మాతృభాషలో చదివించడం చిన్నతనంగా భావిస్తున్నారని.. అది మంచిది కాదని కనీసం 6వ తరగతి వరకు మాతృభాషలో చదివించండి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు.**

# జమిలి ఎన్నికలపై 31 మందితో జేపీసీ

(మొదటిపేజీ తరువాయి)



ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరఫున టీఎం సెల్వగణపతి, పీ విల్సన్ ఉన్నారు.

బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు. మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్‌డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.



# టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా దిల్‌రాజు

## బాధ్యతలు స్వీకరణ

- సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి
- సింగిల్ విండో ద్వారా షూటింగ్‌లకు అనుమతి
- దిల్‌రాజు స్పష్టీకరణ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) చైర్మన్‌గా సినీ నిర్మాత వి.వెంకటరమణ రెడ్డి అలియాస్ దిల్ రాజు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాసాబ్‌ట్యాంక్‌లోని టీఎఫ్‌డీసీ కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఆయన బుధవారం పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా దిల్‌రాజుకు సమాచార పౌర సంబంధాల ప్రత్యేక కమిషనర్ డాక్టర్ హరీశ్ పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమానికి పలువురు సినీ రంగ ప్రముఖులు హాజరై దిల్ రాజును అభినందించారు.

### సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి

పదవీ భాద్యతలు చేపట్టిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి చెందిన షూటింగ్స్ తెలంగాణలో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఎగ్జిబిటర్స్ సమస్యల పరిష్కారంతో పాటు, సినీ నిర్మాతలకు షూటింగ్ ల అనుమతులను సింగిల్ విండో ద్వారా లభించేందుకు కృషి చేస్తానని అన్నారు.



# ఈ ఫార్ములా కార్ రేసు కేసు

**దూకుడు పెంచిన ఏసీబీ.. నేడో, రేపో పలువురికి నోటీసులు**

## సీఎస్ లేఖతో కేసు నమోదుకు ఏసీబీ నిర్ణయం



**హైదరాబాద్, మహా :** ఈ ఫార్ములా కార్ రేసు కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. కేసు నమోదుకు సన్నద్ధమైంది. ఇప్పటికే నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని కోరుతూ ఏసీబీకి సీఎస్ శాంతి కుమారి లేఖ రాశారు. ఈ లేఖకు గవర్నర్ అనుమతి ఇచ్చిన కాపీని జత చేశారు. సీఎస్ శాంతికుమారి లేఖతో ఏసీబీ రంగంలోకి దిగింది. ఈ ఫార్ములా కార్ రేసులో రూ. 50 కోట్లు దారి మళ్ళినట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఈ మొత్తం వ్యవహారంలో సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ తో పాటు మాజీ మంత్రి కేటీఆర్ ల ప్రమేయం ఉందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసు ప్రాధాన్యత నేపథ్యంలో ఏసీబీ కూడా ఆధారాలను ఒకటికి రెండు సార్లు పరిశీలించి నిర్ధారణకు రావాలని భావిస్తోంది. సేకరించిన, వివిధ వర్గాల నుంచి ఆధారాలను క్రోడీకరించుకుంటున్న ఏసీబీ ఒకటి రెండు రోజులలో నోటీసులు జారీ చేయనుంది. అనంతరం నోటీసులకు నిందితులు ఇచ్చే సమాధానంపై ఏసీబీ ముందుకెళ్లనుంది. ఒకవేళ నిందితుల నుంచి సరైన సమాధానం రాకపోతే అరెస్ట్ చేయనుంది. నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాల్సిందిగా కోరుతూ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి మంగళవారం ఏసీబీకి లేఖ రాశారు. రూ.50 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయని, వీటిపై విచారణ జరపాలని లేఖలో కోరారు. సెక్షన్ 17 ప్రకారం కచ్చితంగా గవర్నర్ ఆమోదం తీసుకోవాల్సి ఉన్నందున ఇంతకాలం గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వం ఎదురు చూసింది. కొద్ది రోజుల క్రితం గవర్నర్ కార్యాలయం నుంచి క్లియరెన్స్ రావడంతో ఇప్పటికే గవర్నర్ ఆమోదం తెలిపిన లేఖను కూడా ఏసీబీకి రాసిన లేఖతో సీఎస్ పంపించారు. ఈ ఫార్ములా కేసులో మొదటి నుంచి మాజీ మంత్రి కేటీఆర్ పేరు, అరవింద్ కుమార్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరి పేర్లు ఎఫ్ఐఆర్ లో చేర్చే అవకాశం ఉంది. ఎఫ్ఐఆర్ లో చేర్చి తర్వాత మొదటగా నోటీసులు జారీ చేస్తారు. బీఎన్ఎస్ యాక్ట్ 35 ప్లస్ వన్ ప్రకారం మొదటగా నోటీసులు జారీ చేసి వివరాలు సేకరిస్తారు. విచారణకు హాజరు కావాలని పిలుస్తారు. వారిచ్చే వివరాలతో సంతృప్తి చెందకపోతే ఏసీబీ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని విచారించే ఛాన్స్ ఉంది. ఏది ఏమైనా గత కొంత కాలంగా రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఈ ఫార్ములా కేసు ఏసీబీ చేతుల్లోకి వెళ్ళడంతో ఎప్పుడు ఏం ఝురుగుతుందో అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాలలో నెలకొంది.

ANN తెలుగు
మహా పత్రిక 03
గురువారం, హైదరాబాద్ | 19-12-2024 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM


# అసెంబ్లీలో భూభారతి

## 2024 ఆర్వోఆర్ చట్టం

### ప్రవేశపెట్టిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మహా :** సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్ఓఆర్ భూభారతి చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. బుధవారం శాసనసభలో మంత్రి భూభారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్ చట్టం 49 ఏళ్ల పాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందన్నారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు, కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు, సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. 18 రాష్ట్రాలలోని ఆర్ఓఆర్‌లను అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని భూభారతిలో పొందుపరిచామని మంత్రి తెలిపారు

### మంత్రి ప్రసంగంలో హైలైట్స్...

- భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం.
- భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది.
- ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్ఓఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది.
- ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది.
- కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు.
- కానీ వేలాది పుస్తకాలు చదివిన మేధావి 2020 ఆర్వోఆర్ చట్టం ద్వారా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో మూడేండ్లలోనే లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయి.
- ఉన్న నాలికకు మందేస్తే కొండ నాలుక ఊడిన ట్లు ధరణి పరిస్థితి తయారైంది.
- రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావాల్సినవి కోర్టుల దాకా వెళ్ళాల్సి వచ్చింది.
- నాలుగు గోడల మధ్య కూర్చుని వారికి అనుకూలంగా ఉండేలా ధరణిని అప్పటి పాలకులు బలవంతంగా మన నెత్తిమీద రుద్దారు.
- ధరణి మానవ సంబంధాలను సైతం దెబ్బతీసింది.
- మనుషుల మధ్య దూరాన్ని పెంచింది.
- భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్ళకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికీ మార్గం లేకుండా చేసింది.
- అందుకే మా నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ధరణిని అరేబియా మహా సముద్రంలో వేస్తామని హామీ ఇచ్చారు. మా హామీని తెలంగాణ ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారు. దానికి అనుగుణంగా మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో మా సహచర ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధరణిని బంగాళాఖాతంలో కలిపి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు భూభారతిని తీసుకొస్తున్నాం.
- ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ధరణి కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భూ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. అనేకసార్లు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రెవెన్యూ చట్టాలను ఈ కమిటీ అధ్యయనం చేసింది.
- ఆనాటి దొరలు గడీల్లో కూర్చుని తయారు చేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలు కోరుకున్న విధంగా తెలంగాణ భూభారతి డ్రాఫ్టు బిల్లును ఇదే అసెంబ్లీలో ఆగస్టు 2న ప్రవేశపెట్టాం.
- ప్రజల నుంచి చట్టం రావాలనే ఉద్దేశంతో అదే రోజున సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచాం. దాదాపు పాతిక రోజుల పాటు ప్రజా ప్రతినిధులు, రైతుసంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రిటైర్డ్ అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాం. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలను స్వీకరించారు.
- చివరకు 2020 చట్టంలో ప్రధాన పాత్ర పోషించిన తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచనలు కూడా స్వీకరించాం. ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం.
- ప్రజా స్వామ్యబద్ధంగా ఈ సభలో భూభారతి బిల్లును ప్రవేశపెడుతున్నాం.




# అసెంబ్లీలో డ్రంక్ అండ్ డ్రైవ్ లొల్లి

### అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ పెట్టాలన్న హరీశ

### తాగి సభకు వస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు

### మీ మామ సభకు తాగి రావడం లేదంటూ విప్ ఐలయ్య ఫైర్


### కోమటిరెడ్డి వర్సెస్ హరీశ్ మధ్య మాటల మంటలు



**హైదరాబాద్, మహా :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్‌రావు అని, ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి, వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు అన్నారు. దీనిపై విప్ బీర్ల ఐలయ్య తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నాడని అసెంబ్లీకి రావడంలేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి తెలంగాణ కోసం పదవులు త్యాగం చేసిన నాయకుడన్నారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రావొద్దనే

### హరీష్ రావు డ్రంకెన్ డ్రైవ్ డిమాండ్.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మహా: కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తాజాగా కేసీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలను తప్పబట్టారు. అసెంబ్లీ వద్ద డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలన్న హరీశ్ రావు వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించేందుకు సీఎంకు అభ్యంతరం లేదని, ఎందుకంటే ఆయన మద్యం సేవించరని, కానీ, ప్రాబ్లమంతా హరీశ్ రావుకే వస్తుందన్నారు. ఇప్పటికే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని, ఒకవేళ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తే ఇంకెప్పుడూ రాడు అని ఎద్దేవా చేశారు. డ్రంకెన్ డ్రైవ్ విషయమై హరీశ్ రావు తొందరపడి అడిగాడని, కానీ, ఆయనను కేసీఆర్ తిడుతాడంటూ జగ్గారెడ్డి సెటైర్లు వేశారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ దోచుకుందని, రోడ్లు వేయలేదని మంత్రి ఆరోపించారు. మంత్రి వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందిస్తూ రోడ్లపై నిర్వహించే డ్రంకెన్ టెస్టులను అసెంబ్లీ వద్ద కూడా నిర్వహించాలన్నారు. కొంతమంది సభ్యులు తాగొచ్చి సోయి లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ హరీశ్ రావు పేర్కొన్నారు. వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలుగజేసుకుని, హరీశ్ రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో హరీశ్ రావు వ్యాఖ్యలపై అసెంబ్లీ కొద్దిసేపు దద్ధరిల్లింది.

## 79 పాఠశాలలు తిరిగి ప్రారంభించాం

### మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో ఆరు వేల పాఠశాలలను మూసివేశారనడం సరికాదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు టి.రవీందర్ రావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 202324 విద్యా సంవత్సరంలో జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు 1,745 కాగా, 202425 విద్యా సంవత్సరంలో 1,913 ఉన్నాయని చెప్పారు. 202425లో జీరో ఎన్‌రోల్‌మెంట్ అయిన 79 పాఠశాలలను తిరిగి ప్రారంభించినట్టు చెప్పారు. రూ.1,100 కోట్ల అంచనా వ్యయంతో అన్ని పాఠశాలల్లో ఏఏపీసీ క్రింద పునరుద్ధరించినట్టు తెలిపారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలేసిన సివిల్ వర్క్స్ పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. అంతకు ముందు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఊరు పాఠశాలలో పనులు కూడా సగంలో ఆగిపోయాయని తెలిపారు.

# రోజుకో వేషం

## ఒకరోజు నలుపు.. మరోరోజు ఖాకీ

### బటన్ లు వదిలేసిన టీషర్ట్ లు.. గులాబీ ఎమ్మెల్యేల ఫ్రస్టేషన్



**హైదరాబాద్, మహా:** అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు ఏడాది తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవర్తిస్తున్న తీరుపై విస్మయం వ్యక్తమవుతోంది. ప్రధానంగా కేటీఆర్, హరీష్ పోటీపడుతున్న తీరు, అసెంబ్లీ లోపలా.. బయట మాట్లాడుతున్న తీరు, ప్రవర్తిస్తున్న విధానం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం కొందరు ఎమ్మెల్యేల చేతులకు బేడీలు వేసుకుని, అందరు ఎమ్మెల్యేలు నల్లచొక్కాలు.. టీ షర్ట్ లు ధరించి సభకు వచ్చారు. ఇక మీడియా పాయింట్ నుండి చిట్ చాట్ దాకా.. పోటీ కనిపిస్తోంది. మరోవైపు బుధవారం కేటీఆర్ ఆటోను స్వయంగా నడుపుకుంటూ ఎమ్మెల్యేలతో కలిసి సభకు వచ్చారు. ఆటో కార్మికులకు మద్దతుగా అందరూ ఖాకీ షర్ట్ లు, టీషర్ట్ లు ధరించి వచ్చారు. గతంలోనూ ఉమ్మడిరాష్ట్రంలో పలు సందర్భాల్లో నిరసనలు తెలిపారు. కానీ ఇపుడు మీడియా స్పేస్ ఉద్యమం జరుగుతోందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. మరోవైపు అసెంబ్లీకి టీషర్ట్ లతో హాజరవుతున్న ఎమ్మెల్యేలు కనీసం తాము ధరించిన టీ షర్ట్ లకు బటన్ లు కూడా వదిలేసి.. లక్షలాది ప్రజలు చూసే సభలో మాట్లాడుతున్నారు. సభలో హుందాగా వ్యవహరించకుండా.. పలువురు సభ్యులు ప్రవర్తిస్తున్న తీరు వేషదారణ చూసి గులాబీనేతలకు



ఈ దఫా ఫ్రస్టేషన్ కు మించి ఏదో జరుగుతున్నదనే చర్చ జరుగుతోంది. గతానికి భిన్నంగా ఈసారి కేటీఆర్, హరీష్‌ల మధ్య స్పష్టమైన పోటీ కనబడుతోందని, గతంలో యాక్టివ్ గా ఉన్న మెజారిటీ ఎమ్మెల్యేలు న్యూట్రల్ అయిపోయారన్న విశ్లేషణలు సాగుతున్నాయి. గురువారం హుందాగా వస్తారా.. మరో వేషంతో వస్తారా అన్న ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇక లాబీల్లో ఫొటోలు, వీడియోలు తీయొద్దనే మాట బోర్డులకే పరిమితం కాగా, సభ నియమాలను అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.



## త్వరలో తెలంగాణ ఆర్టీసీలో

# 3,039 ఉద్యోగాలు

### శాసనసభకు తెలిపిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, మహా :** టీజీఎస్‌ఆర్టీసీలో కొత్తగా 3,039 ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో వెల్లడించారు. అసెంబ్లీలో సభ్యులు వివేక్, ఆది శ్రీనివాస్, పాల్వాయి హరీష్ తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ జిల్లా కేంద్రాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు సంతోషంగా ఉచిత ప్రయాణం చేస్తున్నారని, దీంతో బస్సులకు డిమాండ్ పెరిగిందన్నారు. అందువల్ల రాష్ట్రంలో కొత్త రూట్లను కూడా పెంచుతామన్నారు వేములవాడ, ధర్మపురి, కొండగట్టు క్షేత్రాలను కలుపుతూ బస్సుల లింకింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో ఆర్టీసీలో 55,000 మంది ఉద్యోగులుంటే, ప్రస్తుతం 40,000 మంది ఉన్నారని చెప్పారు. 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్‌కు పంపిస్తున్నామన్నారు.

## ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్

### త్వరలోనే అకౌంట్లలో డబ్బులు

### ప్రతీ ఏటా రూ.12 వేలు.. మంత్రి కీలక ప్రకటన

**మహా:** ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. త్వరలోనే వారి అకౌంట్లలోకి డబ్బులు జమ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తామని అన్నారు. ఆటో కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. వారికి ప్రతి సంవత్సరం రూ. 12 ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి ఆర్థిక సంక్షోభం కారణంగా ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో ఆటో డ్రైవర్లను తాము ఆదుకుంటామని అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల అంశంపై అసెంబ్లీలో బీఆర్ఎన్ ఎమ్మెల్యేలు కావాలనే రచ్చ చేస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులు కేవలం బస్తాండ్ల వద్దకు మాత్రమే వెళ్తున్నాయని.. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఆటోలనే ఎక్కుతున్నారని చెప్పుకొచ్చారు.

## రేపో మాపో పోలీసులు

# వేస్తరు బేడీలు

### బేడీలు వీళ్ళు వేసుకునుడేంది అధ్యక్షా

### అసెంబ్లీలో రచ్చరచ్చ.. విదేశీవిద్యానిధిపై భగ్గు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. సభలో బేడీల అంశంపై మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవాచేశారు. బేడీలు వేసుకునుడేంది అధ్యక్షా.. రేపో మాపో వేస్తరు పోలీసులు బేడీలు అంటూ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సెటైర్లు వేశారు. సభ ప్రారంభ కాగానే విదేశీ విద్యార్థుల స్కాలర్ షిప్‌ల అంశం అసెంబ్లీని కుదిపేసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే, బిల్లులు క్లియర్ చేయాలంటే 10 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై పదేపదే ఈ వ్యాఖ్యలు చేశారాయన. దీనిపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేక్ సీనియర్ సభ్యులని ఆయన ఇలాంటి మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి. ఇష్టానుసారం నోటి కొచ్చినట్టు ప్రభుత్వంపై డిఫమేటరీ మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఆ వ్యాఖ్యలు ఎమ్మెల్యే వెనక్కి తీసుకోవాలని కోరారు. గడిచిన పదేళ్లలో ఎవరు ఏ సందర్భంలో తీసుకున్నారనే దానిపై సభలో చర్చిందామన్నారు. స్కాలర్ షిప్‌ల అంశం ప్రాసెస్‌లో ఉందన్నారు మంత్రి. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రవర్తనపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈలోగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కమీషన్ల ప్రభుత్వం బీఆర్ఎస్ అంటూ మండిపడ్డారు. గొర్రెల పంపిణీ, దళిత బంధు స్కీమ్ వరకు వేల కోట్లను బీఆర్ఎస్ నేతలు వసూలు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా స్కీమ్‌లు అందిస్తోందన్నారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సంపాదకీయం | EDITORIAL | గురువారం, హైదరాబాద్ | 19-12-2024
ANN తెలుగు

# చెప్పాడు.. చేశాడు

## బంగాళాఖాతంలోకి ధరణి..

## చెప్పినట్లే చేసిన సీఎం రేవంత్

### ధరణిని సముద్రంలోకి విసిరేస్తామన్న ముఖ్యమంత్రి మాట నమ్మారు

### అందుకే.. కాంగ్రెస్‌ను గెలిపించారు

### ఇక భూ భారతి.. 2024 ఆర్వోఆర్ చట్టం ప్రకటించిన మంత్రి పొంగులేటి



తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ భూభారతి చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం శాసనసభలో మంత్రి భూభారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఇటువంటి అద్భుత చట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉందని వివరించారు. అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది కొత్త సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు.

**రాష్ట్రమంతా అభిప్రాయ సేకరణ**

కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, నాటి ప్రతి పక్షనేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని అరేబియా సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. ఆగస్టు 2న తాము ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు, కవులు, మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు, సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని వివరించారు. మాజీ మంత్రి హరీష్‌రావు 7 పేజీలు, వినోద్ రావు 5 పేజీల సలహాలు, సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. 33 జిల్లాల్లో ఒక్కోరోజు ప్రత్యేక చర్చా వేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. 18 రాష్ట్రాలలోని ఆర్వోఆర్‌లను అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని భూభారతిలో పొందుపరిచామని చెప్పారు మంత్రి.

**ధరణితో దగాపడ్డ బతుకులు**

ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సామాన్యుల నుంచి ప్రముఖుల దాకా సతమతమయ్యారు. ఉదాహరణగా కొన్ని ఘటనలను వివరించారు మంత్రి పొంగులేటి. "కేసముద్రం మండలం నారాయణపురంలో కెరవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారు. కానీ, ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదు. సర్వే నెంబర్లు 149, 150, 154, 156, 168 తదితరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయి. ధరణి 2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చి చెప్పారు. దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గత ప్రభుత్వ హయాంలో 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు ఆపివేశారు. దీంతో భూములు అమ్ముకొని కుటుంబంలో పెళ్లిళ్లు, చదువుల కోసం ఖర్చు చేద్దామనుకొనే సామాన్య రైతులకు తీవ్ర అసౌకర్యం కలిగింది" అని వివరించారు. భూభారతి బిల్లుకు సంబంధించి 22 - 23 సార్లు అభిప్రాయాలు తీసుకున్నామని, అందువల్లే బిల్లు ప్రవేశపెట్టడంలో జాప్యం జరిగిందని చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా బిల్లు తయారుచేసేందుకు కృషి చేశామని, సాదాసీదా బిల్లును ప్రజలపై రుద్దే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.

**1971 తర్వాత మళ్లీ ఇప్పుడే**

భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ, కేసీఆర్ ప్రభుత్వం దీన్ని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు. కానీ, వేలాది పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ 2020 ఆర్వోఆర్ చట్టం ద్వారా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో మూడేండ్లలోనే లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయి.

**మానవ సంబంధాలను సైతం దెబ్బ తీసిన ధరణి**

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ధరణి పరిస్థితి తయారైంది. రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావాల్సినవి కోర్టుల దాకా వెళ్ళాల్సి వచ్చింది. నాలుగు గోడల మధ్య కూర్చుని వారికి అనుకూలంగా ఉండేలా ధరణిని అప్పటి పాలకులు బలవంతంగా జనం నెత్తిమీద రుద్దారు. ధరణి మానవ సంబంధాలను సైతం దెబ్బతీసింది. మనుషుల మధ్య దూరాన్ని పెంచింది. భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్ళకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికీ మార్గం లేకుండా చేసింది. అందుకే రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ధరణిని అరేబియా సముద్రంలో వేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని తెలంగాణ ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారు. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, సహచర ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధరణిని బంగాళాఖాతంలో కలిపి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు భూ భారతిని తీసుకొస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## ప్రధానాంశాలు

- గత చట్టం (2020)లోని తప్పులను అధ్యయనం చేసి భూ భారతి ద్వారా సరిదిద్దడం
- పార్టు బీ లో ఉన్న 18 లక్షల ఎకరాలకు పరిష్కారం
- గ్రామీణ ప్రాంతాల్లోని ఆబాదీ/గ్రామకంఠం సమస్యలకు పరిష్కారం
- భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం
- రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు.

### ధరణితో కొంత వరకే పని.. ఇప్పుడలా కాదు

- ధరణిలో రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటు ఉండేది. తప్పులకు పరిష్కారం చూపే వ్యవస్థే లేదు. ఇప్పుడు అలా ఉండదు.
- సేల్ డీడ్, వారసత్వం కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38 ఈ తదితర మొత్తం 14 రకాల భూ హక్కులపై మ్యుటేషన్ పవర్స్ ఆర్డీవో చేతిలో.
- సాదా బైనామా - 2020 నవంబరు 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం.
- దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నెంబర్ ఇస్తారు.
- జమాబందీ, గ్రామ రెవెన్యూ రికార్డులు - 2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధంగా కొనసాగిస్తారు. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది.
- భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ళ కోసం లాండ్ ట్రైబ్యునల్స్ ఏర్పాటు. అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై ప్రభుత్వ నిర్ణయం. 124 రెవెన్యూ చట్టాలకు అనుగుణంగా న్యాయం పొందే వెసులుబాటు.
- ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్‌ను కొత్త చట్టంలో పొందుపరిచారు.
- ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై చర్యలు తీసుకుని శిక్షించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా తీసుకొచ్చారు.

### అనుభవదారుడు / ఖాస్తు కాలం

- 2014కి ముందు పాస్ బుక్కులు కలిగి ఉండి అనుభవదారుడిగా పొసిషన్‌లో ఉన్నవారు ధరణి తరువాత రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది.
- భూ భారతిలో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతాభావానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఈ చట్టం వారికి సముచిత స్థానం కల్పిస్తుంది.

### మాన్యువల్ రికార్డుల భద్రత

- రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తారు.

### భూ భారతి ప్రత్యేకతలు

- ధరణిలో 33 మాడ్యూళ్లు (ఆప్షన్స్) ఉండేవి. ఇప్పుడు దాన్ని ఆరు మాడ్యూళ్ళకు కుదించారు.
- గతంలో మాన్యువల్‌గా పహాణీలో 32 కాలమ్‌లు ఉండేవి. వాటిని ధరణిలో ఒకే కాలమ్‌కు గత ప్రభుత్వం కుదించింది. ఇప్పుడు దాన్ని 11 కాలమ్‌లు చేశారు.
- గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించింది. ఇప్పుడు భూ భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తారు.
- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేలా ఈ చట్టాన్ని రూపొందించారు.
- భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న భూములు న్న ఆసాములకు వారి మొబైల్ నెంబర్లకే అప్‌డేట్స్ వెళ్ళే సౌకర్యాన్ని కల్పించారు.

## ధరణితో ఏర్పడిన సమస్యలెన్నో

ధరణి వల్ల సామాన్యులకు నష్టమే తప్ప ఉపయోగం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏళ్లు గడిచినా సమస్యల పరిష్కారం కాక, సతమతం అయినవారు ఎందరో. ఇది పెద్దవాళ్ల కోసమే ఏర్పాటైదన్న విమర్శలు వచ్చాయి. కోర్టులు సైతం ధరణి సమస్యలపై ప్రశ్నించిన సందర్భాలున్నాయి.

- నిర్ణీత సమయంలో ఈ – పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ జరగలేదు
- డేటా సవరణ కోసం చేసుకున్న ఆన్ లైన్ అర్జీల పరిష్కారం ఆలస్యం
- సర్వే కోసం ఎఫ్ లైన్ దరఖాస్తు పెట్టుకున్న పట్టించుకోలేదు
- కారణం లేకుండానే ఆన్ లైన్/ఎఫ్ లైన్ దరఖాస్తుల తిరస్కరణ
- సెక్షన్ 7కు లిమిటేషన్ పీరియడ్ వివరంగా చెప్పలేదు
- అమ్మకం, కొగోలు లావాదేవీలను సకాలంలో పూర్తి చేయడానికి ధరణిలో అప్‌లోడ్ చేసిన జనరల్, స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీలను పట్టించుకోలేదు
- సెక్షన్ 7లో పేర్కొన్న కోర్టు డిక్రీ అనే దానిలో స్పష్టత ఇవ్వలేదు
- కోర్టు కేసుల్లో వివాదంలో ఉన్న భూమి మాత్రమే కాకుండా, సర్వే నెంబర్లన్నీ నిషేధిత జాబితాలో చేర్చారు
- పొరబాటున ఏదైనా సర్వే నెంబర్ నిషేధిత జాబితాలో చేరినా, ప్రభుత్వ భూమి అని మారినా, దానిని మార్చడానికి ధరణిలో ఆప్షన్ లేదు
- భూ సమస్య రిజెక్ట్ అయితే కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవడం తప్ప ఇంకో మార్గం లేదు
- ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూముల వివరాలు కూడా ధరణిలో లేవు. ఇలా ఎన్నో సమస్యలు ధరణితో పుట్టుకొచ్చాయి.

## ధరణి వల్ల వివాదాల్లో చిక్కుకున్న భూముల వివరాలు

| | |
|---|---|
| కారణాలు లేకుండా ఉన్న భూమి | 5,07,000 ఎకరాలు |
| ఆధార్ ఇవ్వనివి | 2,59,515 ఎకరాలు |
| నాలా పూర్తయి వివాదంలోని భూమి | 1,38,130 ఎకరాలు |
| అమ్మినట్టు చూపుతున్న భూమి | 1,37,400 ఎకరాలు |
| సాదాబైనామా | 1,04,850 ఎకరాలు |
| ప్రభుత్వ భూమి | 93,300 ఎకరాలు |
| అక్రమంగా బదలాయించినవి | 78,540 ఎకరాలు |
| సర్వే నెంబర్లలో విస్తీర్ణ తేడాలు | 49,300 ఎకరాలు |
| సివిల్ కోర్టు కేసులు | 34,750 ఎకరాలు |
| ఫారెస్ట్ (రెవెన్యూ రికార్డుల్లో) | 34,600 ఎకరాలు |
| రెవెన్యూ కోర్టు కేసులు | 27,880 ఎకరాలు |
| ఫారెస్ట్ సరిహద్దు వివాదాలు | 21,600 ఎకరాలు |
| ఎండోమెంట్ | 15,994 ఎకరాలు |
| ఇనాం కింద సెటిల్ కానివి | 14,610 ఎకరాలు |

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

(మొదటిపేజీ తరువాయి)



బీజేపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ వక్రీకరణలను తాను ఖండిస్తున్నానని అమిత్ షా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ వ్యతిరేకి అని, రిజర్వేషన్లు, రాజ్యాంగానికి వ్యతిరేకమని విమర్శలు గుప్పించారు. వీరసావర్కర్‌ను అవమానించిందీ, ఎమర్జెన్సీ విధించినదీ కాంగ్రెస్ పార్టీయేనని, రాజ్యాంగ విలువలన్నింటినీ వాళ్లు కాలరాసారని విరుచుకుపడ్డారు. నా మాటలను వాళ్లు వక్రీకరించారు. ఇంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను సైతం ఎడిట్ చేశారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు నా స్టేట్‌మెంట్లను ఎడిట్ చేశారు. ఈరోజు సైతం నా ప్రకటనను వక్రీకరిస్తూ ముందుకొచ్చారు.

నేను మాట్లాడిన పూర్తి స్టేట్‌మెంట్‌ను పబ్లిక్ ముందుకు తీసుకురావాలని మీడియాను కోరుతున్నాను అని అమిత్ ,ా విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్‌ను ఎన్నడూ విమర్శించని పార్టీకి చెందిన వాడిని నేను. తొలుత జనసంఘ్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూనే ఉన్నాయని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అంబేద్కర్ సిద్ధాంతాల వ్యాప్తి చేస్తూనే వచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్ల పటిష్టతకు బీజేపీ పాటుపడిందని, ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కూడా చెప్పదలచుకున్నానని అన్నారు. ఆయన రాహుల్ గాంధీ ఒత్తిడిలో చిక్కుకున్నారని అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్ పార్టీనే బీఆర్ అంబేద్కర్‌కు 'భారత రత్న' ఇవ్వకుండా, లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి చేయాల్సినదంతా చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ ను మొదటి నుంచి అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని భారత రత్న ఇవ్వకపోగా పార్లమెంట్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేయాలదని అమిత్ షా దుయ్యబట్టారు. అంబేద్కర్ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తే ఇష్టం లేని నెహ్రూ తన ఇంట్లో వంట మనిషిని అంబేద్కర్‌పై పోటీకి దింపి ఓడించింది వాస్తవం కాదా అని నిలదీశారు. కాంగ్రెస్ హయంలోన దళితులపై దాడులు అధికంగా జరిగాయని అమిత్ షా విరుచుకుపడ్డారు. అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం కోసం అంబేద్కర్ రాజ్యంగాన్ని కాలరాసింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీని విధించి రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి చీకటి రాజ్యాన్ని ఏలింది కాంగ్రెస్ పార్చీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేమెప్పుడూ అంబేద్కర్‌ను ఆయన రచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తామని స్పష్టం చేశారు.

# కేసీఆర్ చెప్పినట్లే చేశాం

(మొదటిపేజీ తరువాయి)





కాళేశ్వరం ప్రాజెక్టును కట్టాలన్నది అప్పటి సీఎంగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయమేనని, మేడిగడ్డ సహా మూడు బ్యారేజీల ఎంపిక కూడా ఆయనదేనని రిటైర్డ్ చీఫ్ సెక్రెటరీ ఎస్కే జోషి స్పష్టం చేశారు. వార్షిక బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు చేసిన కేటాయింపులతో పాటు సప్లిమెంటరీ పేరుతో నిధులు విడుదలయ్యేవన్నారు. భారీ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులు కష్టసాధ్యం కావడంతో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని ఎంక్వయిరీ కమిషన్ బుధవారం నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా ఈ విషయాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మిడిహట్టి దగగర ప్రాణహిత ప్రాజెక్టు కట్టాలనే నిర్ణయం జరిగిందని, నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం ఇచ్చిన రిపోర్టుతో పాటు మహారాష్ట్రలో ముంపు ప్రాంతం ఉంటుండడంతో వచ్చిన అభ్యంతరం కూడా మరో కారణమని జస్టిస్ ఘోష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రాజెక్టు స్థలాన్ని అప్పటి సీఎం కేసీఆర్ మార్చాలనే నిర్ణయం తీసుకున్నారని ఎస్కే జోషి తెలిపారు. ప్రాజెక్టుకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల గురించి ఎస్కే జోషి బదులిస్తూ, ఇది ఒక కాంప్లెక్సు ప్రాజెక్టు అని, మొత్తం 28 ప్యాకేజీలు, 8 లింకులు ఉన్నందున వేర్వేరు తేదీల్లో అనుమతులు మంజూరై ఉండొచ్చని, మొత్తంగా దాదాపు 200 ఉంటాయని సూచన ప్రాయంగా తెలిపారు. బ్యారేజీ నిర్మాణ సంస్థలు ఇతర సబ్ ఏజెన్సీల నుంచి తీసుకున్న సాయంపై వివరణ ఇస్తూ, కాంట్రాక్ట్ సంస్థలు అవసరాన్ని బట్టి వేరే సబ్ కాంట్రాక్టు కంపెనీల సాయం తీసుకొని ఉండొచ్చన్నారు. బ్యారేజీల డిజైన్ల లోపం, ఆపరేషన్, మెయింటెనెన్స్ లోపం, గేట్ల ఆపరేషన్‌ల లోపం వంటి కారణాలతో మేడిగడ్డ కుంగిపోయి ఉండొచ్చని వెల్లడించారు. పబ్లిక్ బాండ్స్ ఇష్యూ చేయలేదని, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ప్రాజెక్టును నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### నిర్వహణ లోపాలు- రజత్ కుమార్

మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు కుంగడానికి కారణం గేట్ల ఆపరేషన్స్ సరిగ్గా లేకపోవడమేనని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా పనిచేసిన రజత్ కుమార్ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాన్ని అసెంబ్లీ వేదికగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారని, ఆ తర్వాత 2016లో అనుమతి ఇచ్చారని తెలిపారు. నీళ్ళను ఎగువ ప్రాంతానికి లిఫ్టు చేయడానికి వీలుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల్లో నిల్వ చేయాల్సి వచ్చిందని వివరించారు. తొలుత 2019 సెప్టెంబరులో వరదలు వచ్చాయని, అప్పుడే మేడిగడ్డ బ్యారేజీలో లోపం వెలుగులోకి వచ్చిందన్నారు. నీరు నిల్వ ఉన్నందునే పిల్లర్ కుంగిన ప్రాంతంలో ఫౌండేషన్ కింద ఏం జరిగిందో వెంటనే తెలుసుకోలేకపోయినట్లు తెలిపారు. పునాది కింద ఇసుక కొట్టుకుపోవడం వల్లనే డ్యామేజీ జరిగి ఉండొచ్చన్నారు. నిర్మాణపు పనుల్లో నాణ్యత సరిగ్గా లేకపోవడంతో పాటు గేట్లను సరిగ్గా నిర్వహించకపోవడం, సకాలంలో సరైన తీరులో మెయింటెనెన్స్ పనులను చేపట్టకపోవడం కూడా కారణమన్నారు. మొదటిసారి లోపం వచ్చిన తర్వాత చర్యలు చేపట్టడానికి ఇబ్బందులు ఎదురైనా 2020, 2021లో వచ్చిన వరదలప్పుడూ బ్యారేజీలు తట్టుకుని నిలబడ్డాయని గుర్తు చేశారు. నిజానికి బ్యారేజీల గేట్ల నిర్వహణ బాధ్యత ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌దేనని అన్నారు.

### నేను హాజరు కాలేను - స్మితా సబర్వాల్

కాళేశ్వరం ఎంక్వయిరీ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు కావాల్సిందిగా ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు నోటీసులు జారీ అయ్యాయి. కానీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున విచారణకు తాను హాజరు కాలేనంటూ కమిషన్‌కు రిప్లై ఇచ్చారు. మరోవైపు సోమేష్ కుమార్ గురువారం విచారణకు రానున్నారు.



## కాళేశ్వరంపై కమిషన్ విచారణ షురూ

### కీలక విషయాలు బయటపెట్టిన రిటైర్డ్ ఐఏఎస్

**హైదరాబాద్, డిసెంబర్ 18:** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, మేడిగడ్డ కుంగుబాటుపై కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. బుధవారం నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్లతో ప్రస్తుత ఐఏఎస్ అధికారులను కమిషన్ విచారిస్తోంది. అందులో భాగంగా ఈరోజు పలువురు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు కమిషన్ ముందు హాజరయ్యారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఎస్కే జోషి, నీటిపారుదల శాఖ కార్యదర్శిగా పనిచేసిన రజత్ కుమార్‌ను కమిషన్ విచారించింది. ఈ కమిషన్ విచారణ వాడీవేడీగా జరిగింది.

## ఫార్ములా ఈ-రేస్‌లో అవినీతి జరగలేదు

### శాసనసభ సమావేశాల్లో చర్చ పెట్టండి


### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ





**మహా, తెలంగాణ:** ఫార్ములా ఈరేస్ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు, అవినీతి జరగలేదని.. శాసనసభలో సవివర చర్చ జరిగితే నిజాలేమిటో నిగ్గుతేలుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కేటీఆర్ లేఖ రాశారు. ఫార్ములాఈ రేస్ వ్యవహారంలో కొన్ని నెలలుగా గత భారాస ప్రభుత్వం మీద, ముఖ్యంగా తనపై ప్రభుత్వం అనేక నిరాధార అరోపణలు చేస్తోందని కేటీఆర్ ఆక్షేపించారు. మంత్రివర్గ సమావేశంలోనూ గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్లు వార్తా కథనాలు వచ్చాయని, కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మీడియాకు రకరకాల లీకులు ఇస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు గోడల మధ్య చర్చ కన్నా.. శాసనసభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలన్న సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములాఈ రేస్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకుందని, 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకొందని కేటీఆర్ లేఖలో గుర్తు చేశారు. రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందని గుర్తు చేశారు. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని విమర్శించారు.

## ముంబైలో ఘోర పడవ ప్రమాదం 13 మంది మృతి?



**ముంబై, మహా :** ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం చోటుచేసుకుంది. బోటులో విహరిస్తూ ఆహ్లాదకరంగా గడుపుతున్న పర్యాటకులకు ఊహించని పరిణామం ఎదురైంది. ఓ స్పీడు బోటు అమాంతంగా వచ్చి ఢీకొట్టడంతో ఫెర్రీ బోటు బోల్తా పడింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందినట్లుగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ప్రకటించారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 101 మందిని కాపాడినట్లు తెలిపారు. అప్రమత్తమైన నేవీ గార్డ్స్, పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు.

ముంబైలోని 'గేట్ వే ఆఫ్ ఇండియా' నుంచి ఎలిఫెంటా గుహలకు ఫెర్రీ బోటు ప్రయాణికులతో వెళ్తోంది. అయితే అత్యంత వేగంగా దూసుకొచ్చిన ఓ స్పీడ్‌బోటు ఢీకొట్టింది. దీంతో ఫెర్రీ బోటు మునగడం ప్రారంభించింది. దీంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు రక్షించాలంటూ ఆర్తనాదాలు చేశారు. మరికొందరు ప్రాణభయంతో బెంబేలెత్తి పోయారు. మరికొందరు షాక్‌కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. పోర్టు అధికారులు, కోస్టుగార్డ్, మత్స్యకారుల సహాయంతో వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో ఫెర్రీలో దాదాపు సిబ్బందితో పాటు 85 మంది ప్రయాణి కులు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే స్పీడ్‌బోటు వేగంగా ఢీకొ ట్టిన దృశ్యాలు మొబైల్‌లో రికార్డ్ అయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఫెర్రీ బోల్తా పడే సమయంలో లైఫ్ జాకెట్లు ధరించి ఉన్నారు. అయితే కొందరు ప్రయాణికులు ప్రాణభయంతో బెంబేలెత్తిపోయినట్లుగా కనిపిస్తోంది. స్పీడ్‌బోటు ఢీకొట్టగానే సెకన్లలోనే ఫెర్రీ మునిగిపోయింది. ఒక వైపు ఒరిగిపోయింది. ఈ గందరగోళంలో కొందరు మునిగిపోయినట్లుగా తెలుస్తోంది. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## లగచర్ల ఘటనలో కీలక అప్ డేట్

### అరెస్టయిన వారిలో 23 మందికి బెయిల్

### ఇంకా జైలులోనే సురేశ్

**హైదరాబాద్, మహా :** లగచర్ల ఘటనలో అరెస్టయిన వారిలో 23 మందికి భారీ ఊరట లభించింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి ఘటనలో అరెస్టయిన నిందితుల్లో సురేశ్‌కు తప్ప మిగతా 23 మందికి బెయిల్ మంజూరు చేస్తూ నాంపల్లి స్పెషల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాడికి ప్రధాన కారకుడని భావిస్తున్న సురేశ్‌కు మాత్రం కోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. సురేశ్ బెయిల్ పిటిషన్ నేడు వాదనలు కొనసాగే అవకాశం ఉంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితోపాటు మిగతా 22 మందికి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్ రెడ్డి రూ. 50 వేలు, మిగతా వారు రూ.20 వేల చొప్పున షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణకు హాజరు కావాలని పట్నం నరేందర్ రెడ్డిని నాంపల్లి కోర్టు ఆదేశించింది. నవంబర్ 7 వ తేదీన లగచర్ల గ్రామానికి భూ సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్ళిన కలెక్టర్ అధికార బృందంపై దాడి జరిగింది. ఈ దాడిలో కొంతమంది అధికారులకు గాయాలవగా, కలెక్టర్ సురక్షితంగా బయటపడ్డారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 22 మంది రైతులను దఫల వారీగా అరెస్టు చేశారు. కేసులో కీలక పాత్రదారి అంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ర రెడ్డిని పోలీసులు హైదరాబాద్ లో అరెస్టు చేశారు. ఘటన జరిగిన ఏడు రోజుల తర్వాత సురేష్ పోలీసుల ముందు లొంగిపోయాడు. అప్పటి నుంచి జైలులో ఉన్న వారి తరపున న్యాయవాది కిరణ్ కుమార్ బెయిల్ కోసం ప్రయత్నించగా బుధవారం కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## అదాని అంశంపై మాట్లాడే హక్కు రేవంత్‌కు ఎక్కడిది

### రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది

### కాంగ్రెస్‌కు దమ్ముంటే అదాని దోషి అని ఆధారాలివ్వాలి

### నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు కేసీఆర్, రేవంత్ రెడ్డి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ఢిల్లీ, మహా :** మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలుష నేతలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముందు ధర్నా చేయడాన్ని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. రేవంత్ వ్యవహారం గురివింద గింజ సామేతలా ఉందని వ్యాఖ్యానించారు. అదాని అంశంపై మాట్లాడే హక్కు రేవంత్ కు లేనేలేదన్నారు. రూ. 100 కోచట్లు అదానీ కంపనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్ కింద తీసుకుని ఒప్పందాలు చేసుకున్నారని, ఎందుకోసం రూ. 100 కోట్లు సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రూ. 100 కోట్లను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తు లేదా అని ప్రశ్నించారు. వంద కోట్లు ఎందుకు అడిగారు, ఎందుకు ఇస్తామన్నారు అన్న వివరాలన్నింటినీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అదానీపై చర్యలు తీసుకోవాలంటున్న రేవంత్, రాహుల్‌ను నేను ఒకటే ప్రశ్న వేస్తున్నానని, ఏ రకంగా అదానీపై చర్యలు తీసుకోవాలో చెప్పాలని సవాల్ విసురుతున్నానని అన్నారు. అదానిపై అభియోగాలకు సంబంధించి ఒక్క ఆధారాన్నైనా మీడియా ముందు కానీ, న్యాయస్థానాలకు ఇచ్చారా అని నిలదీశారు. ప్రజల ఋందు ఆధారాలు చూపించకుండా విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇటీవల వివిధ రాష్ట్రాలలో జరిగిన వరుస ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ ఫ్రస్టేషన్ లో ఉందని, ఈ నేపథ్యంలో అధానిపై ఆందోళన దిగుతూ ప్రజల్లో ఉనికి కోసం ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుకత్వం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ నిరూపించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మాటమీద నిలబడే సత్తా లేక బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిగా తెలంగాణ సరైన పాలన లేదని, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ లేదని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా అన్ని రకాల వైఫల్యాలతో 12 ఏళ్ళలో రావాల్సిన ప్రజా వ్యతిరేకతను 12 మాసాల్లోనే కూడగట్టుకున్నారన్నారు. తన తప్పులను కప్పి పెట్టి కేంద్రం ప్రభుక్వంపైన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన వ్యక్తిగత విమర్శలు చేస్తూ రేవంత్ రెడ్డి ధర్నా చేయడాన్ని చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంచున్నారన్నారు.

కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఒక్కటేనని, రేవంత్ రెడ్డి కేసీఆర్ వైపే ఉన్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ స్నేహితులేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీయే రావాలని కాంగ్రెస్ అధిష్టానం కోరుకుంటుందన్నారు. అందుకే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాట పాడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు నాణేనికి బొమ్మా బొరుసు లాంటి వారని కిషన్ రెడ్డి పోల్చారు., తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ళ పాలనకు, కాంగ్రెస్ ఏడాది పాలనకు ఏ మాత్రం తేడా లేదని, ప్రజలను వంచించడంలో, తెలంగాణ సంపదను దోచుకోవడంలో, కుటుంబ పాలనను తీసుకు రావడంలో రెండు పార్టీలూ ఒకటేనని పేర్కొన్నారు. పార్టీ పిరాయింపులలోనూ రెండు పార్టీలు ఒకేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మూకుమ్మడిగా, ప్రజా తీర్పును అగౌరవపరిచిన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అని కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేను బీఏసీ చైర్మన్ గా నియమించడం, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయించడం కంటే ఎక్కువ ఉదాహరణలు రెండు పార్టీలు ఒక్కటే అనేందుకు సరిపోతాయన్నారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మారిస్తే రేవంత్ రెడ్డి పరింత దిగజారుస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరు, ఎప్పుడు, ఎక్కడ అప్పులు ఇస్తారో తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్యం

### ఢిల్లీ ప్రజలకు ఆప్ పార్టీ కీలక హామీ

### సంజీవని యోజన అమలు చేస్తామని ప్రకటన




**మహా. ఢిల్లీ:** ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ఆప్ పార్టీ కీలక హామీ ఇచ్చింది. మరోసారి ఆప్ అధికారంలోకి వస్తే 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందించేలా 'సంజీవని యోజన' అమలు చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామన్నారు.

# ఏజెన్సీలో డాక్టర్ అప్పయ్య సేవలు మరువలేనివి

- డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు
- అప్పయ్యకు వైద్య ఉద్యోగుల ఘన సన్మానం




**ములుగు, మహా :** ములుగు ఏజెన్సీ ప్రజల ఆరోగ్యం పట్ల డాక్టర్ అప్పయ్యకు పట్టింపు ఎక్కువని, జిల్లాలో ఆయన సేవలు మరువలేనివని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్. గోపాల్ రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఇటీవల బదిలీపై వెళ్లిన పూర్వ జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్యను ఉద్యోగులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. డీఎంహెచ్ఓ గోపాలరావు మాట్లాడుతూ ములుగు జిల్లాలో సాధారణ గిరిజన కుటుంబంలో వైద్యునిగా రాణిస్తూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు గొప్ప సేవలు చేశారని పేర్కొన్నారు. 8 ఏళ్లు పనిచేసి మారుమూల గ్రామాలను, వాగులు, వంకలు దాటి అడవిలో, గుట్ట ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు, గుత్తి కోయాలకు వైద్య సదుపాయాలు అందించారాన్నరు. ఆహార అలవాట్లు, ప్రభుత్వ వైద్య సేవల పట్ల అవగాహన కల్పించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు, రాష్ట్ర గవర్నర్ చేత అభినందనలు అందుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో ఆశా కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి సమన్వయంతో అందరినీ కలుపుకుపోయే గుణశీలుడని, కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాల ఏర్పాటుకు కృషి చేశాడని అన్నారు. ప్రతి ప్రోగ్రాంకు, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారుచేసి కార్య నిర్వహణలో శక్తి వంచన లేకుండా పనిచేశాడన్నారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ బాధ్యత, ఇష్టంతో పని చేసినట్లయితే ఆ శాఖకు వన్నె తేవడమే కాక వ్యక్తిగతంగా కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, ఆఫీస్ సూపరిండెంట్, ఇన్చార్జి డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బీఎస్కే టీం డాక్టర్స్, మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆఫీస్ డీఈఓ కిరణ్, సతీష్, అనిల్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై దళిత సంఘాల ఆగ్రహం

**ఆదిలాబాద్ మహా :** రాజ్యసభలో భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో దేశ హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారె కాంరాజ్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండలకేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ రూపశిల్పి పరమ పూజ్య భారతరత్న డా .బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బీజేపీ దేశాన్ని సర్వనాశనం చేస్తోందని, సావర్కర్ ఐడియాలాజీ ఈ దేశంలో చెల్లదని అన్నారు.హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ఆయనే పూర్తి బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## ఐలాపురం సమ్మక్క సారలమ్మ జాతరకు

# నిధులు విడుదల చేయాలి

**తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ పోడెం బాబు**

**కన్నాయిగూడెం, మహా:** మండలంలోని ఐలాపురం గ్రామంలో ఉన్న సమ్మక్క సారలమ్మలను తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ పోడెం బాబు, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... 'ఐలాపూర్ లో జరిగే మహ జాతర సందర్భంగా గుడి వద్ద బోరు పైప్ లైన్స్ లిఫ్టింగ్ ద్వారా గుడి చుట్టూ ప్రాంగణంలో నల్లాలు ఏర్పాటు చేయాలి. గుడి ప్రక్కన విస్తీర్ణం రెండెకరాల వెడల్పు ఏర్పాటు చేయాలి. గుడి దగ్గర ఉన్నటువంటి కరెంటు పోల్స్ తొలగించాలి. అంతేకాకుండా సర్వాయి నుండి సారలమ్మ తల్లిని తీసుకువచ్చే క్రమంలో ఆ దారి సమ్మక్క గుడికి వెళ్లే దారికి సర్వాయి రోడ్డును కలపాలని, సర్వాయి గ్రామంలో కరెంటు ఏర్పాటు చేయాలని, గుడి చుట్టూ ప్రహరీ గోడ జాతర వరకు సబ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాధికారులు విజయవంతంగా చేయుటకు సహకరించాలి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వన దేవతల సమ్మక్క సారలమ్మ జాతరకు సకాలంలో నిధులను విడుదల చేయాలి' అని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ డైరెక్టర్ శోభన్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు కోరల్ సంపత్, పూజారి వాసం లక్ష్మయ్య, వట్టం సాధన రావు. ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం

**ఆదిలాబాద్ మహా :** వయస్సు పెరిగినకొద్దీ అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయని, ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన జీవనం గడపాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ సూచించారు. ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి మిల్కాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరమైన పలు అంశాలపై అవగాహన కల్పించారు. వయస్సు పెరిగిన కొద్దీ పలు రకాల ఆరోగ్య సమస్యలు సీనియర్స్ సిటిజన్స్‌ను వేధిస్తాయన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికావద్దన్నారు. తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. అనంతరం కార్యక్రమానికి అతిథులతో పాటు వైద్యులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సీనియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు



# ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**ఆదిలాబాద్, మహా:** ఆర్థిక నేరాల నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మావల పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. నేరాల కట్టడిలో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఉండాలన్నారు. స్టేషన్ సిబ్బంది ఏర్పాటు చేసిన డ్రిల్ ను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. తదుపరి స్టేషన్ ఆవరణను, పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ ను పరిశీలించి ప్రతిరోజు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి రిసెప్షన్, సాంకేతిక నిపుణుల పనితీరు, ఉమెన్ హెల్ప్ డెస్క్, సిబ్బంది వేచి ఉండు గది, స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించారు. మావల పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాలలో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు.ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా కచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, మావల ఎస్ హెచ్ఓ వి విష్ణువర్ధన్, ఎస్సై పవార్ గౌతమ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ

**ఆదిలాబాద్ మహా :** జిల్లాలో చలి విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా స్వచ్చంద సంస్థలు తోచిన విధంగా సాయం అందించేందుకు ముందుకొస్తున్నాయి. స్థానిక షిర్డీ సాయి సేవా సొసైటీ విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణీ చేసి ఔదార్యం చాటుకుంది. ఫౌండర్ అధ్యక్షులు దెబ్బడి అశోక్ నేతృత్వంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో గల 50 మంది విద్యార్థులకు దుప్పట్లు పంచడమే కాకుండా , హాస్టల్ లో కిటికీల నుండి చలి గాలి రాకుండా ఫైబర్ క్లాత్ తో ప్యాక్ చేయించారు. అక్కడి ముఖ్యమైన నీటి సమస్యను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో సొసైటీ ఉపాధ్యక్షులు నాలం అనిల్ కుమార్, అధికార ప్రతినిధి సురేష్ భాస్కర్ వార్, సంస్థ మేనేజర్ పసుపుల రాజు, స్కూల్ సెక్టోరల్ అధికారి శ్రీకాంత్, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ




**ఆదిలాబాద్ మహా :** భిన్నత్వంలో ఏకత్వం... భారత దేశ ఔన్నత్యానికి నిదర్శనమని దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్ఫా గార్డెన్ లో సర్వమత సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు పలు అంశాలపై ప్రసంగించారు. అనంతరం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిరుపేదలకు దుప్పట్లు పంపిణి చేసి మానవత్వాన్ని చాటారు. ఈ మేరకు దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ.... యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశ బలమని, అందుకే ప్రపంచ దేశాల్లో గౌరవాన్ని పొందుతున్నామని అన్నారు. పరమత సహనం పాటించాలన్నారు. ఏ వర్గం వారైనా వారి ఆకలి తీర్చడం కనీస ధర్మమని పేర్కొన్నారు. సమాజ హితం కోసం ముందుకుసాగాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ రాకేష్ , సామాజిక కార్యకర్త బండారి దేవన్న, అడ్వకేట్ భావన , హాఫీజ్ రిజ్వాన్ , ఫైసల్ బిన్ వహాబ్,హాఫీజ్ ఆరిఫ్ ఖాన్, షేక్ జలాల్ , ఖిజర్ పాషా, అమీమ్ షరీఫ్ ,ఖిజర్ యాఫై, మహ్మద్ షకీల్ పాల్గొన్నారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**



**హనుమకొండ:** క్రీడలలో రాణించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు, క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెట్లో రూ. 375 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని అన్నారు. క్రీడల్లో పాల్గొని స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్ జిల్లాతోనూ పోటీపడాలన్నారు. వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాణించి హనుమకొండ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్రంలో మార్మోగేలా తీసుకురావా లన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను అడ్డుకున్న

# కృష్ణ కాలనీవాసులు





**ములుగు, మహా:** కృష్ణ కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు ములుగు బండారుపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు పనుల్లో చేపడుతున్న డ్రైనేజీ పనులను బుధవారం అడ్డుకున్నారు. ములుగు నుండి బండారుపల్లి రోడ్డుకు కిలోమీటర్ మేర ఫోర్ లైన్ కోసం రూ. 6 కోట్ల 30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ పనుల్లో భాగంగా నిర్మాణం జరుగుతున్న మూడు ఫీట్ల సైడ్ డ్రైనేజీ వాటర్ లైన్ ను కృష్ణ కాలనీ ఫీట్ డ్రైనేజీలకు కలుపుతున్నారని, ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే డ్రైనేజీలలోని నీరుమొత్తం కృష్ణ కాలనీలోకి చేరి కాలనీ నీట మునిగే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోకుండా నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సైడ్ డ్రైనేజ్ వాటర్ ను ఎన్ హెచ్ హైవే లైన్ కు, లేదా ఊరు చివరకైనా పంపించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకు ఆందోళనలు ఆపబోమని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధాకర్, మోహన్, నవీన్, రాజిరెడ్డి, సంపత్ రావు, వేల్పూరి సత్యనారాయణ, కృష్ణ, కుమార్, మెకానిక్ రాజు, శ్రీరామ్ రవి, ఎగ్ బాల్, రాజ్, కుమారస్వామి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాల స్వాముల పడిపూజ

**నిర్మల్ మహా :** నిర్మల్ పట్టణంలోని చింతకుంట వాడ కాలనీలో బాల స్వాములు అర్చకులు ఆలుగోటు సురేష్ చారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరటి మండపంలో గణపతి సుబ్రహ్మణ్య స్వామి అయ్యప్ప స్వామి చిత్రపటాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు పంచామృతలతో అభిషేకాలు చేపట్టి పదునెట్టాంబడి వెలిగించారు. బాలస్వామి అయ్యప్ప పాటకు చిన్నారులు చేసిన నృత్యం పలువురుని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బాల స్వాములు అమ్ముల చరణ్ సేన్, రితిక్ష ,సాయి శ్రద్ధ, మణి చైత్ర,నికేతన్ గురుస్వాములు చెనిగారపు చిన్నయ్య, జనార్ధన్,భోజరెడ్డి సాయిరెడ్డి,కోటగిరి అశోక్, అడప పోశెట్టి,గవాస్కర్, మూర్తి సదానంద్,సేనాపతి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# పాఠశాల పని వేళల్లో మార్పు

**మహా :** ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి.సింగిల్ డిజిట్ కు చేరుకున్నందున పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో పెట్టకుని పాఠశాలల పనివేళల్లో మార్పులు చేయాలన్న ఉపాధ్యాయ సంఘాల విన్నపం మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందించారు. సమయాన్ని కుదిస్తూ రేపటి నుండి ఉదయం 9.40 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పాఠశాలలు కొనసాగేలా ఆదేశాలు జారీ చేసారు.



# కేంద్ర ప్రభుత్వనివి రాజ్యాంగాన్ని బలహీనపరిచే చర్యలు

**కార్పొరేట్ శక్తుల కోసం లేబర్ కోడ్ లు, నల్ల చట్టాలు.. ఒకే ఎన్నికతో ఏకపార్టీ పాలన.. ప్రజాస్వామ్య విరుద్ధం**

**రాష్ట్రంలో ప్రజాపాలనంటూనే నిర్బంధాలు.. తిట్ల దండకం తప్ప ప్రజా సమస్యల మాటెత్తట్లేదు**

**సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**




**ఖమ్మం, డిసెంబర్ 18, మహా.** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి విధ్వంసం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల కోసమే నాలుగు లేబర్ కోడ్ లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ మోరంపూడి పుల్లారావు నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు ప్రసంగించారు. దేశ సమైక్యతకు బీజేపీ ముప్పు పరిణమించింది అన్నారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ఏక పార్టీ పాలన వస్తుందని, దేశ రాష్ట్రాల్లో ఒకే పార్టీ.. అదీ బీజేపీ మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని చెప్పారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బీజేపీ తీసుకొస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచి ధ్వంసం చేసే కుట్రలకు పూనుకుంటోందని తెలిపారు. జీఎస్టీ తరహాలో నల్ల చట్టాలు భారం కాబోతున్నాయని, పంట ధర నిర్ణయం రైతాంగం చేతుల్లో లేకుండా పోతుందని హెచ్చరించారు. పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర సాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులు హరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రాలకు జాతీయ ఆదాయంలో 50 శాతం వాటా ఉండాలన్నారు.

**తిట్లపైనే దృష్టి... ప్రజా సమస్యలపై లేదు : తమ్మినేని వీరభద్రం**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పరస్పరం తిట్టుకోవడం తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజాస్వామ్యం పేర ఏడో గ్యారెంటీ ఇచ్చిన సీఎం నిర్బంధాలను యథాతథంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ తరహా లోని ఇప్పుడు కూడా మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీల నేతలను అరెస్టు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. లగచర్ల విషయంలో సీపీఐ (ఎం) బృందం హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కు తగ్గినట్లు చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ తో సమస్యలను పక్కదోవ పట్టించే చర్యలు కొనసాగుతున్నాయి తప్ప.. పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న ప్రభుత్వం ఉన్న రూ.10 వేలను కూడా ఇవ్వటం మానేసిందన్నారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే విషాన్ని నియంత్రించకుండా మూసీ ప్రక్షాళన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రేవంత్ ను కేసీఆర్, కేసీఆర్ ను రేవంత్ లేకుండా చేస్తే అభ్యంతరం లేదు కానీ ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేస్తే జనం సహించబోరన్నారు. ఏడాది పాలనలో హామీలు అమలు చేయక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, వాగ్దానాలు చేసేటప్పుడు రాష్ట్రం రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న విషయం తెలియదా? అని సీఎంను తమ్మినేని ప్రశ్నించారు.

## రాజ్ భవన్ ముట్టడిలో

# తెలంగాణ కాంగ్రెస్ నాయకుల భాగస్వామ్యం

**హైదరాబాద్, డిసెంబర్ 18:మహా.** కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ టీపీసీసీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు ఏం. నరేందర్ రెడ్డి, డోర్నకల్ యువ ఎమ్మెల్యే , ప్రభుత్వ విఫ్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ యువజన నేతలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోని విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ నినాదాలు చేశారు. రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని తెచ్చిందని నాయకులు పేర్కొన్నారు.





# మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం..

## 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది.

ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

# అంబుజాలోకి సంఘీ, పెన్నా

## విలీనం చేయనున్న అదానీ గ్రూప్.. ఏకం కానున్న సిమెంట్ తయారీ సంస్థలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

**విలీనం ఇలా..**

ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ పుల్లీ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

### గట్టి పోటీ

సంఘీ, పెన్నాల విలీనంతో ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌కు మార్కెట్‌లో ఉత్పత్తి, అమ్మకాలు, కార్యకలాపాల దృష్ట్యా గట్టి పోటీని ఇవ్వడానికి వీలవుతుందని కూడా అదానీ గ్రూప్ యోచిస్తున్నది. కాగా, 2022 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ దాదాపు రూ.51,000 కోట్లతో అంబుజా సిమెంట్స్‌ను కొన్న సంగతి విదితమే. ఇక ఏసీసీ లిమిటెడ్‌లో అంబుజా సిమెంట్స్‌కు 51 శాతం వాటా ఉన్నది. రూ.31,000 కోట్లతో మరో 26 శాతం అదనపు వాటానూ కొనేందుకు సిద్ధమయ్యారు.

### స్కోడా కార్లు ప్రియం

**ముంబై, డిసెంబర్ 17:** స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.

## టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు..!

బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోనది పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.

# క్రీడా వార్తలు SPORTS NEWS




## టాప్-3లోకి మందన

### ఐసీసీ వన్డే, టీ20 ర్యాంకింగ్స్

**దుబాయ్ :** భారత మహిళల స్టార్ క్రికెటర్ స్మృతి మందన తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తాచాటింది. మంగళవారం విడుదలైన ర్యాంకింగ్స్‌లో మందన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని 734 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు చేరుకుంది. రెండు ర్యాంక్‌లు చేజార్చుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 13వ ర్యాంక్‌కు పడిపోయింది. ఇటీవల ఆస్ట్రేలియాతో ఆఖరి వన్డేలో సెంచరీ చేయడం ద్వారా మందన తన ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకుంది. మరోవైపు టీ20 ర్యాంకింగ్స్‌లోనూ 741 పాయింట్లతో ఒక స్థానం ఎగబాకిన మందన మూడో ర్యాంక్‌కు చేరుకుంది.

## రిటైర్మెంట్ ప్రకటించిన స్పిన్నర్ అశ్విన్

బ్రిస్బేన్: ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్టు చివరి రోజు అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించేశాడు. టెస్టు కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు అశ్విన్. అతను 106 టెస్టుల్లో 24 యావరేజ్‌లో 537 వికెట్లు తీసుకున్నాడు. అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఉన్నాడతను. కుంబ్లే 132 టెస్టుల్లో 619 వికెట్లు తీసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్‌లో.. అశ్విన్ అడిలైడ్ టెస్టులో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను 53 రన్స్ ఇచ్చి ఓ వికెట్ తీసుకున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన హోం సిరీస్‌లో అతను కేవలం 9 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అశ్విన్ టెస్టుల్లో 3503 రన్స్ చేశాడు. దాంట్లో ఆరు సెంచరీలు, 14 అర్ధశతకాలు ఉన్నాయి. క్రికెట్ ఆల్‌రౌండర్లలో అశ్విన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. మూడు వేల రన్స్, 300 వికెట్లు తీసిన 11 ఆల్‌రౌండర్ల లిస్టులో అతను ఉన్నాడు. రికార్డు స్థాయిలో అశ్విన్ 11 సార్లు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. మేటి స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌తో సమానంగా నిలిచాడతను.





## వర్షంతో నిలిచిన ఆట.. బ్రిస్బేన్ టెస్టు డ్రా

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియా, భారత్ మధ్య గబ్బా మైదానంలో జరిగిన మూడవ టెస్టు డ్రాగా ముగిసింది. 275 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ .. వికెట్ నష్టపోకుండా 8 రన్స్ చేసింది. అయితే టీ బ్రేక్ తర్వాత వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో రెండు జట్లకు చెందిన ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇచ్చేసుకున్నారు. అయిదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటి వరకు ఇరు జట్లు చెరో విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. బ్రిస్బేన్‌లో ఆఖరి రోజు మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ఇండియా 260 రన్స్‌కు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా రెండు ఇన్నింగ్స్‌లో 89 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన దశలో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఇక 275 రన్స్ టార్గెట్‌తో ఇండియా బరిలోకి దిగింది. కానీ వరుణుడి జోక్యంతో మ్యాచ్ డ్రా అయ్యింది. మెల్‌బోర్న్‌లో డిసెంబర్ 26వ తేదీ నుంచి బాక్సింగ్ డే టెస్టు జరగనున్నది. ఇవాళ ఉదయం భారత పేసర్లు ఆసీస్‌ను వణికించారు. బుమ్రా ఈ టెస్టులో మొత్తం 9 వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతను 3 వికెట్లు తీసుకున్నాడు.

## 14 ఏళ్లు నీతో కలిసి ఆడా.. భావోద్వేగానికి లోనవుతున్నా: విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌కు స్పిన్నర్ అశ్విన్ ఇవాళ గుడ్‌బై చెప్పాడు. రిటైర్మెంట్ ప్రకటించిన ఆ స్టార్ స్పిన్నర్‌పై మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీస్పందించాడు. 14 ఏళ్ల నీతో కలిసి ఆడానని, రిటైర్ అవుతున్నట్లు ఇవాళ చెప్పగానే కాస్త భావోద్వేగానికి లోనైట్లు విరాట్ పేర్కొన్నాడు. తన ట్విట్టర్‌లో అతను స్పందించాడు. నీతో కలిసి ఆడిన ఆ క్షణాలన్నీ గుర్తు వచ్చినట్లు చెప్పాడు. నీతో సాగిన జర్నీలో ప్రతి సందర్భాన్ని ఎంజాయ్ చేసినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. నీ నైపుణ్యం, మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యాన్నిఅద్భుతమని తెలిపాడు. భారత క్రికెట్‌లో నిన్నొక లెజెండ్‌గా గుర్తిస్తారన్నాడు. నీకు, నీకు కటుంబానికి బెస్ట్ విషెస్ చెబుతున్నట్లు కోహ్లీ తెలిపాడు. బ్రిస్బేన్ టెస్టు చివరి క్షణాల్లో.. కోహ్లీ, అశ్విన్ డ్రెస్సింగ్ రూమ్‌లో కలిసి కూర్చున్నారు. మ్యాచ్ డ్రా అయినట్లు ప్రకటించగానే.. అశ్విన్‌ను కోహ్లీ హత్తుకున్నాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది. 106 టెస్టుల్లో 537 వికెట్లు తీసుకున్నాడు అశ్విన్. 116 వన్డేల్లో 156 వికెట్లు, 65 టీ20ల్లో 72 వికెట్లు తీసుకున్నాడతను. 2010లో అంతర్జాతీయ క్రికెట్ లో వన్డేతో అరంగేట్రం చేశాడు.

## గబ్బా టెస్ట్ డ్రా.. టీమిండియా WTC ఫైనల్ ఆశలు సజీవం..!

బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో ఆస్ట్రేలియాభారత్ మధ్య జరిగిన మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC) పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడవ స్థానంలోనే కొనసాగుతున్నది. అయితే, WTC ఫైనల్‌కు చేరుకోవాలన్న భారత్ ఆశలు సజీవంగా నిలిచాయి. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. గబ్బా టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా ఎనిమిది పరుగులు చేసింది. ఈ సమయంలో వరుణుడు మ్యాచ్‌కు ఆటంకం కలిగించగా.. ఇద్దరు కెప్టెన్లు మ్యాచ్‌ను డ్రాగా ముగించాలని నిర్ణయించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేసింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్ 260 పరుగుల వద్ద ముగిసింది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 185 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఏడు వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేసింది. ఆ తర్వాత ఆసిస్ డిక్లేర్ చేశారు. దాంతో 274 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతున్నది. డ్రా నేపథ్యంలో ఇరుజట్లు పాయింట్లు పంచుకోవడంతో.. టీమిండియా పాయింట్లు 57.29 నుంచి 55.88కి పడిపోయాయి. పాయింట్ల పట్టికలో భారత్ మూడో స్థానంలో ఉండగా.. దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉన్నది. WTC 202325 సైకిల్‌లో ఫైనల్‌కు చేరుకోవాలంటే.. భారత్ తప్పనిసరిగా రాబోయే రెండు మ్యాచ్‌లలో తప్పనిసరిగా ఓటమి నుంచి గట్టెక్కాల్సిందే.



## కివీస్ ఘన విజయం

### సిరీస్ ఇంగ్లండ్ సొంతం

**హామిల్టన్ :** ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో న్యూజిలాండ్ 423 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 21తో కైవసం చేసుకుంది. మంగళవారం ముగిసిన టెస్టులో కివీస్ నిర్దేశించిన 658 పరుగుల లక్ష్యఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోరు 18/2తో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకు ఆలౌటైంది. పిచ్ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ కివీస్ బౌలర్లు సాంట్నర్ (4/85), సౌథీ (2/34), హెన్రీ (2/62) ధాటికి ఇంగ్లండ్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. బెతెల్ (76), రూట్ 54) అర్ధసెంచరీలతో రాణించారు. గాయం కారణంగా కెప్టెన్ బెన్ స్టోక్స్ బ్యాటింగ్‌కు రాలేదు. సాంట్నర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', బ్రూక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కింది. న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ టిమ్ సౌథీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు ద్వారా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.


# కల్కి 2898 ఏడీ మేనియా..

## జపనీయుల ప్రేమలో తేలిపోతున్న నాగ్ అశ్విన్






మహానటి ఫేం నాగ్ అశ్విన్ (Nag Ashwin) దర్శకత్వం వహించిన సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ (Kalki 2898 AD). ప్రభాస్ (Prabhas) టైటిల్ రోల్‌లో నటించిన ఈ మూవీని వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ సినిమా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. కాగా ఈ చిత్రం జనవరి 3 2025న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జపనీస్ మూవీ లవర్స్ కురిపిస్తున్న ప్రేమకు ఫిదా అయిపోతున్నాడు నాగ్ అశ్విన్. ఈ స్టార్ డైరెక్టర్‌కు ఘన స్వాగతం పలుకుతూ జపనీస్ ఫ్యాన్స్ పంపించిన లెటర్లతో ఆనందంలో మునిగి తేలుతున్నాడు. బెడ్‌షీట్‌లో లెటర్స్ పెట్టి వాటి మధ్యలో పడుకున్న స్టిల్‌ను షేర్ చేసుకున్నాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఇలా పొంగిపోయేలా చేయడం అత్యంత అరుదైన విషయం. కానీ జపనీస్ ప్రేమ అలాంటివి. వారు నేర్చుకొని మరి తెలుగు లిపిలో రాశారు. మీ అందరి ప్రేమకు Arigato gozaimas (జపనీస్‌లో ధన్యవాదాలు అని అర్థం). మీరందరూ కల్కి 2898 ఏడీని ఎప్పుడు ఆస్వాదిస్తారా..? అని ఎక్జయిటింగ్ ఉందంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫీలింగ్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ అవుతుండగా.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రల్లో నటించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.



# ఆ టైంలో నా కెరీర్ క్లోజ్ అయిపోయిందనుకున్నా.. మహీరాఖాన్

షారుక్‌ఖాన్‌తో నటించిన రయీస్.తో ఇండియాలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది పాకిస్థానీ నటి మహీరాఖాన్. సోషల్‌మీడియాలో ఈ భామకున్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌బీర్‌కపూర్‌తో కలిసి సిగరెట్ పట్టుకుని దిగిన ఫొటోలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయని తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పర్సనల్‌గా, ప్రొఫెషనల్‌గా ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారనే విషయంపై మాట్లాడింది. ది లిటిల్ వైట్ డ్రెస్ అంటూ ఓ జాతీయ మీడియాలో తనపై రాసిన కథనం గురించి చెబుతూ.. అప్పుడేం జరుగుతుందో అంతగా గుర్తించలేకపోయానంది. పాక్‌లో మంచి నటిగా పాపులర్ అయిన ఈ నటికి ఏమైందంటూ వచ్చిన వార్తలను చూసి తనకేమైనా పిచ్చి లేసిందా..? అని అనుకున్నానని చెప్పింది. దీంతో ఇక తన కెరీర్ క్లోజ్ అయిపోయిందనిపించిందన్న మహీరాఖాన్.. తన లైఫ్‌లో అవే కష్టతరమైన రోజులని చెప్పింది.ఓ వైపు విడాకుల బాధలో ఉంటే.. మరోవైపు పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌పై ఎఫెక్ట్ పడిందని.. ఈ విషయంలో తాను చాలా సార్లు ఏడ్చిన సందర్భాలున్నాయని చెప్పుకొచ్చింది. తాను సింగిల్ పేరెంట్‌గా ఉన్న టైంలోనే ఈ ఫొటోలు లీక్ అయ్యాయని.. కానీ కష్టకాలంలో తన అభిమానులు మద్దతుగా నిలిచారంది మహీరాఖాన్. ఇప్పుడీ ఎమోషనల్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## డెకాయిట్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

అడివి శేష్ కథానాయకుడిగా రూపొందుతోన్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డెకాయిట్'. షనైల్ డియో దర్శకత్వంలో సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రానికి అడివి శేష్, షానీల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. తర్వాత మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్ ఉంటుంది. మంగళవారం అడివి శేష్ పుట్టిన రోజు సందర్భంగా 'డెకాయిట్' వరల్డ్‌లోకి కథానాయిక మృణాల్ ఠాకూర్‌ని స్వాగతిస్తూ, అడివి శేష్, మృణాల్ ఠాకూర్ పాత్రల మధ్య కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ రెండు పోస్టర్లని మేకర్స్ విడుదల చేశారు. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్‌పై ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి కథగా 'డెకాయిట్' రూపొందుతున్నదని, మనసులకు హత్తుకునే ప్రేమకథతో కూడిన ఉద్వేగపూరిత యాక్షన్ ఎంటర్టైనర్ ఇదని, మృణాల్ తన కెరీర్‌లోనే ప్రత్యేకమైన పాత్ర చేస్తున్నదని అడివి శేష్ తెలిపారు. 'డెకాయిట్'లో భాగం అవుతున్నందుకు మృణాళ్ ఠాకూర్ ఆనందం వెలిబుచ్చింది. ఇందులో అడివి శేష్, మృణాల్ పాత్రలు విలక్షణంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సమర్పణ: అన్నపూర్ణ స్టూడియోస్.

### నాగచైతన్య, సాయిపల్లవి

# శివతాండవం..

### తండేల్ శివశక్తి సాంగ్ రిలీజ్ టైం ఫిక్స్



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య (Naga Chaitanya) కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్ (Thandel). చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి (Sai Pallavi) ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్యచందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా

# అందాల రాక్షసి

నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.

# అలా ప్రేమలో పడ్డాం..

### చైతూతో రిలేషన్ ఎలా మొదలైందో క్లియర్‌గా చెప్పిన శోభిత



ఇటీవలే యువ హీరో నాగచైతన్యతో వివాహబంధంలోకి అడుగుపెట్టింది శోభితా ధూళిపాళ్ల. పెళ్లి తర్వాత దంపతులిద్దరూ కలిసి ఓ జాతీయ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా చైతన్యతో తన పరిచయం, ప్రేమ, పెళ్లికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను శోభితా ధూళిపాళ్ల పంచుకుంది. రెండేళ్ల క్రితం చైతన్యతో తన స్నేహం మొదలైందని, 2022 ఏప్రిల్ నుంచి నాగచైతన్యను ఇన్‌స్టాలో ఫాలో అవుతున్నట్లు శోభితా తెలిపింది. తామిద్దరం భోజనప్రియులమని, పరిచయమైన తొలి రోజుల్లో ఎక్కువగా ఫుడ్ గురించే మాట్లాకునేవాళ్లమని చెప్పింది. చైతన్యకు తెలుగులో మాట్లాడటమంటే చాలా ఇష్టమని, తరచూ తనను తెలుగులో మాట్లాడమని కోరేవాడని శోభిత గుర్తు చేసుకుంది. 'నేను సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటా. నా గ్లామర్ ఫొటోలతో పాటు స్ఫూర్తినిచ్చే స్టోరీలకు చైతన్య లైక్ కొట్టేవాడు. మేమిద్దరం తొలిసారి ముంబయిలోని ఓ కేఫ్‌లో కలుసుకున్నాం. ఆ తర్వాత కొన్నాళ్లకు కర్ణాటకలోని ఓ పార్క్‌కు వెళ్లాం. ఆ తర్వాత అమెజాన్ ప్రైమ్ ఈవెంట్‌కు వెళ్లాం. అక్కడి నుంచి మా బంధం బలపడింది' అని శోభితా ధూళిపాళ్ల తెలిపింది. ఇరు కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడిన తర్వాత ఈ ఏడాది గోవాలో పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చానని, చైతూ వెంటనే అంగీకరించాడని ఆమె పేర్కొంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com